నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ


VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 311 | శుక్రవారం,03 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# టాప్ లెవల్.. గ్రీనరీ!

## పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ బెస్ట్


పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా విడుదలైన సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం.. దక్షిణాది రాష్ట్రాలలో పచ్చదనం పెంపులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' (తెలంగాణకు హరితహారం) ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. అటవీ విస్తీర్ణం పెరగడమే కాకుండా, రాష్ట్రంలో వన్యప్రాణుల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం విశేషం.కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు ప్రస్తుతం 24.69 శాతానికి చేరుకున్నాయి. ఇది జాతీయ సగటు అయిన 23.59 శాతం కంటే ఎక్కువ కావడం గమనార్హం. కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాల వల్ల రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణం 27,688 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ పచ్చదనంలో ముందంజలో ఉంది.

- వనమహోత్సవంతో రాష్ట్రమంతటా పచ్చదనం
- గణనీయంగా పెరిగిన అటవీ విస్తీర్ణం
- వన్యప్రాణాలకు అవాసంగా అమ్రాబాద్ ఫారెస్ట్
- ఎకో టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ
- ములుగు జిల్లాలో 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం
- కేంద్రం చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో వెల్లడి

2

వాస్తవ తెలంగాణ :









# మూసీపై ముందుకే!

## ప్రక్షాళనపై ప్రభుత్వానికి ఊరట

- గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు ఎన్జీటీ గ్రీన్ సిగ్నల్
- పటోళ్ల కార్తీక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత

2

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చి, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దారి సుగమం చేసింది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు ముందస్తు అనుమతులు తీసుకోలేదని వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఎన్జీటీ,ప్రభుత్వం వైపు మొగ్గు చూపించింది. దీంతో హైదరాబాద్‌లో మూసీ నది అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. పటోళ్ల కార్తీక్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఎన్జీటీ పూర్తిగా కొట్టివేసింది. పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది. వాస్తవ తెలంగాణ

# అలవికాని హామీలతో కాంగ్రెస్ దగా

- యువతను ముంచిన రేవంత్ సర్కార్
- జాబ్ క్యాలెండర్‌కు మంగళం
- 2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్
- కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఆగ్రహం

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని, ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక ముంచిందని బీఆర్ఎస్ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్‌తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

2

వాస్తవ తెలంగాణ :



# డిగ్రీ లెక్చరర్ పోస్టుల్లో అక్రమాలకు కుట్ర


## జీవోలు 104, 29, 46, 81లను రద్దు చేయాలి : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ :**వాస్తవ తెలంగాణ** : గ్రూప్-1 తరహాలో డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులను తమవారికే కట్టబెట్టడానికి కాంగ్రెస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు దక్కకుండా ప్రతి నోటిఫికేషన్‌కు ఏదో ఒక జీవో అడ్డంకిగా పెడుతున్నారని ఆరోపించారు. డిగ్రీ లెక్చరర్ల పోస్టుల కోసం వేసిన నోటిఫికేషన్‌కు అడ్డుగా జీవో నంబర్ 4 తెచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ చేసిన వారికి 25 మార్కుల వెయిటేజీ, ఇంటర్వ్యూకు 10 మార్కులంటూ నిబంధనలు తమ వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారని విమర్శించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లే లేకుండా 25 మార్కుల వెయిటేజీ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ మూడేళ్లుగా నిర్వహించకపోవటంతో ఎంతో మందికి అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.డీయస్సీకి జీవో నంబర్ 104, గ్రూప్స్‌కు జీవో నంబర్ 29, పోలీసు ఉద్యోగాలకు జీవో నంబర్ 46, గురుకులాలకు జీవో నంబర్ 81, మహిళా రిజర్వేషన్లు రాకుండా జీవో నంబర్ 4 ను తెచ్చారని కవిత చెప్పారు. గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ ఈ జీవోలను కనీసం సమీక్షించలేదని విమర్శించారు. ప్రభుత్వానికి నిరుద్యోగులకు శాపంగా మారిన జీవోలపై సమీక్షించే సమయం లేదా అని కవిత ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులతో కలిసి ఐక్య పోరాటం చేస్తామని హెచ్చరించారు. 15 లక్షల రేషన్ కార్డులను తొలగించేందుకు చేపట్టిన సర్వేను వెంటనే నిలిపివేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

**దళిత క్రైస్తవుల అంశంపై అధ్యయనం**

దళితులు క్రైస్తవులైతే వారికి అంతకు ముందున్న ఎస్సీ హోదా రద్దు అవుతుందంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఆ అంశాన్ని అధ్యయనం చేస్తున్నట్టు కల్వకుంట్ల కవిత తెలిపారు. గురువారం మీడియా ప్రతినిధులతో ఆమె ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అధ్యయనం అనంతరం ఆ అంశంపై ఒక వైఖరి తీసుకుంటామని ఆమె తెలిపారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలతో ఒకరి అవినీతిని మరొకరు బయటపెట్టుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ భుజంపై తుపాకీ పెట్టి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గురి పెట్టారన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాడుతామని తెలిపారు. మావోయిస్టులది, తమది ఒకటే ఎజెండా అనీ, వారు తమతో కలిసి వస్తారని ఆమె తెలిపారు. కల్వకుర్తి నియోజక వర్గంలో కుర్మిద్దలో పేద గిరిజనుల భూములు టీజీఐసీసీ లాక్కొవడానికి వ్యతిరేకంగా త్వరలో పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ ఆవిర్భావం రోజు ఎజెండా చెప్పేందుకే ప్రాధాన్యమిస్తామన్నారు.



# టాప్‌లెవల్.. గ్రీనరీ!

## పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ బెస్ట్

- వనమహోత్సవంతో రాష్ట్రమంతటా పచ్చదనం
- గణనీయంగా పెరిగిన అటవీ విస్తీర్ణం
- వన్యప్రాణాలకు అవాసంగా అమ్రబాద్ ఫారెస్ట్
- ఎకో టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ
- ములుగు జిల్లాలో 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం
- కేంద్ర చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో వెల్లడి

**వాస్తవ తెలంగాణ :** పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా విడుదలైన సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం.. దక్షిణాది రాష్ట్రాలలో పచ్చదనం పెంపులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' (తెలంగాణకు హరితహారం) ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. అటవీ విస్తీర్ణం పెరగడమే కాకుండా, రాష్ట్రంలో వన్యప్రాణుల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం విశేషం.కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు ప్రస్తుతం 24.69 శాతానికి చేరుకున్నాయి. ఇది జాతీయ సగటు అయిన 23.59 శాతం కంటే ఎక్కువ కావడం గమనార్హం. కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాల వల్ల రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణం 27,688 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ పచ్చదనంలో ముందంజలో ఉంది.



### అమ్రాబాద్‌లో పులుల గర్జన

అటవీ విస్తీర్ణం పెరగడం వల్ల వన్యప్రాణులకు సురక్షితమైన అవాసాలు లభిస్తున్నాయి. ము ఖ్యంగా నల్లమల అడవుల్లోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పులుల సంరక్షణలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. 2018లో కేవలం 12గా ఉన్న పెద్దపులుల సంఖ్య, 2026 నాటికి 42కి పెరగడం ఒక చారిత్రాత్మక విజ యం. అనుకూలమైన వాతావరణం, వేటాడటానికి అవసరమైన ఆహారం సమృద్ధిగా దొ రుకుతుండటంతో పులుల జనాభా ఏటా పె రుగుతోంది. దే శంలోనే అతి పెద్ద పులుల ఆ వాసంగా నల్లమల అడవులు గుర్తింపు పొందాయి.

**రాష్ట్రాల వారీగా గ్రీనరీ..**

1. తెలంగాణ: 24.69%
2. ఆంధ్రప్రదేశ్: 22.87%
3. మహారాష్ట్ర: 20.13%
4. కర్ణాటక: 19.96%
5. తమిళనాడు: 17.83%

### జిల్లాల వారీగా పచ్చదనం

రాష్ట్రంలోని జిల్లాల వారీగా పరిశీలిస్తే, ములుగు జిల్లా 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగి మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత కొత్తగూడెం (41.38%), భూపాలపల్లి (41.15%) జిల్లాలు ఉన్నాయి. అయితే, కరీంనగర్ జిల్లా కేవలం 2.29 శాతంతో చివరి స్థానంలో ఉంది. ప్రభుత్వం ఇప్పుడు తక్కువ పచ్చదనం ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

### 33 శాతం లక్ష్యం వైపు అడుగులు

రాష్ట్ర మొత్తం భూభాగంలో 33 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఇందులో భాగంగా 202425లో 19.03 కోట్లు, 202526లో 15.73 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,939 వృక్ష జాతులు, 365 పక్షి జాతులు కొలువై ఉండి జీవ వైవిధ్యాన్ని చాటుతున్నాయి.

### పర్యాటక కేంద్రంగా అమ్రాబాద్

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను కేవలం సంరక్షణ కేంద్రంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో పర్యావరణ పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారనుంది. పచ్చదనం పెంపుతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో తెలంగాణ చూపిస్తున్న ఈ చొరవ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

# సలేశ్వరం జాతర ప్రారంభం... భక్తుల రద్దీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వాస్తవ తెలంగాణ :**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోగల సలేశ్వరం జాతర లింగమయ్య దర్శనం బుధవారం నుంచి ప్రారంభమైంది ఈ సందర్భంగా సర్లేశ్వరం వచ్చే భక్తుల కోసం విసిరుతో ఏర్పాట్లు చేశామని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలోని సుందరమైన నల్లమల అడవులు మధ్య వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర బుధవారం ఉదయం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం జరిగే ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తునయి, ముఖ్యంగా తాగునీటి సరఫరా, అన్నదానం, విశ్రాంతి మండపాలు, తాత్కాలిక నివాస సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఏర్పాట్లపై భక్తులతో కలెక్టర్ ఆరా తీశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వారు సమీక్షించారు. అలాగే సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను బలోపేతం చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని, వైద్య సేవల పరంగా కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించేందుకు మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచారు. అడవి ప్రాంతం కావడంతో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, ఏమన్నా ఇబ్బందులు ఉంటే తెలపాలని కలెక్టర్ భక్తులను కోరారు. భక్తులు సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా జాతరలో పాల్గొనేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతర మూడు రోజులపాటు అధికారులు 24 గంటలు పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కూడా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భద్రత పరంగా ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం నల్లమల అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

జాతరకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తుండటం విశేషం. ప్రకృతి సోయగాల నడుమ జరిగే ఈ జాతర భక్తులకు ఆధ్యాత్మిక, ఆనందాన్ని పంచుతుందన్నారు.మూడు రోజులపాటు కొనసాగే

# మూసీపై ముందుకే ప్రక్షాళనపై ప్రభుత్వానికి ఊరట

- గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్
- పటోళ్ల కార్తీక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత



**వాస్తవ తెలంగాణ :** మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చి, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దారి సుగమం చేసింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు ముందస్తు అనుమతులు తీసుకోలేదని వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఎన్జీటీ, ప్రభుత్వం వైపు మొగ్గు చూపించింది. దీంతో హైదరాబాద్‌లో మూసీ నది అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. పటోళ్ల కార్తీక్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఎన్జీటీ పూర్తిగా కొట్టివేసింది. పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది.

### గాంధీ సరోవర్ పేరుతో కీలక ప్రాజెక్టు

హైదరాబాద్‌కు జీవనాడి అయిన మూసీ నది కాలక్రమేణా కాలుష్యంతో నిండిపోయింది. దీన్ని శుభ్రం చేసి, అందమైన రివర్‌ఫ్రంట్‌గా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం గత కొన్నిసంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తోంది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ఈ క్రమంలో కీలకమైన భాగం. ఇక్కడ సరోవరం నిర్మాణం ద్వారా నది నీటిని సంరక్షించడం, పర్యావరణ సమతుల్యం కాపాడడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలలో స్పష్టం చేస్తున్నారు.

# అలవికాని హామీలతో కాంగ్రెస్ దగా

- యువతను ముంచిన రేవంత్ సర్కార్
- జాబ్ క్యాలెండర్‌కు మంగళం
- 2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్
- కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఆగ్రహం



**వాస్తవ తెలంగాణ :** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని, ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక ముంచిందని బీఆర్‌ఎస్ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్‌తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని పిలుపునిచ్చారు.

### జాబ్ క్యాలెండర్ లేదు....

జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి రోజున బైకు ర్యాలీలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

**వాస్తవ తెలంగాణ**ఏప్రిల్ 02 పటాన్ చెరువు పటాన్చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన బైక్ ర్యాలీలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి గారు కూడా పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. భక్తి, ఐక్యత, దేశభక్తి సందేశాలను చాటి చెప్పిన ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.

# బాటసారులకు, ప్రయాణీకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరం

## చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్




**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్ కంటోన్మెంట్/.** కంటోన్మెంట్ నియోజకవర్గం లోని మోండా డివిజన్ పాస్ పోర్ట్ కార్యాలయం ప్రాంతంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులకు, ప్రయాణీకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలను చేయాలని, నేను కూడా శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో ఏళ్ళుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నానని అన్నారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ను స్ఫూర్తిగా తీసుకుని వైష్ణవి యాదవ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టెంపుల్ కమిటీ చైర్మన్ లు గౌరీ శంకర్, వెంకట్రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ ముదిరాజ్, నందికంటి రవి, బాబూరావు, శ్రీనాథ్, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కీసర డీసీ వసంత అద్వర్యం లో దమ్మాయిగూడ వర్డ్ ఆఫీస్ లో హెచ్ ఎల్ బి సమావేశం..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ వార్డ్ ఆఫీస్ నందు రెవెన్యు విభాగమునకు సంబంధించి ఏప్రిల్ మాసమునకు 5% రిభీట్ తోటి ఇంటి పన్నులు వసూలు చేయుటకు గాను రెవెన్యూ అధికారులకు డిప్యూటీ కమీషనర్ ఎన్ వసంత హెచ్ ఎల్ బి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమ ంలో ఎ ఎమ్ సి లు వెంకటేష్, శ్రవణ్ , మధుసూదన్ రెడ్డి, నగేష్ బాబు, రెవెన్యూ టాక్స్ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్ లు, వార్డ్ ఆఫీసర్స్ మరియు బిల్ కలెక్టర్లు పాల్గొనడం జరిగినది.



# ఎన్ జి ఆర్ ఐ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్ జి ఆర్ ఐ హబ్సిగూడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆశిస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైయి ఉండాలని ఆకాంక్షించారు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఈ ఓ వెంకన్న,బజారు పాండ్డు గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు బికుమల్లా అంజయ్య గుప్తా ,ఈగ అంజనేయులు ,తుమ్మల దేవి రెడ్డి ,బుసం రఘునాథ్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్ ,కడప నర్సింగ్,కిషన్ నాయక్,సంతోష్ కుమార్,రాఘవేంద్దర్ ,బీమ్ సేన్,కాంగ్రెస్ నాయకులు,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,సచిన్,చింటు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన బిల్డింగ్ షెడ్ లో

## యథేచ్ఛగా కొనసాగుతున్న పనులు.... దుండిగల్ సర్కిల్ ని శాసిస్తున్న అవినీతి..







**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు......** దుండిగల్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ శాఖ పనితీరుపై మళ్లీ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల వరుస ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఒక అధికారిని సస్పెండ్ చేసిన ఘటన ఇంకా చల్లారకముందే, అదే శాఖపై తిరిగి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఏసీబీ దాడుల తర్వాత శాఖలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినా, ఆ ఆశలు నెరవేరలేదనే అభిప్రాయం బలపడుతోంది.

**తనిఖీలు జరిగాయి... కానీ మార్పు ఎక్కడ?**

ఏసీబీ తనిఖీల సమయంలో బయటపడ్డ అక్రమాలపై చర్యలు తీసుకున్నట్టు ప్రకటించిన అధికారులు, అనంతరం కఠినంగా వ్యవహరిస్తామని హామీలు ఇచ్చారు. అయితే నెల రోజులు కూడా గడవకముందే మళ్లీ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఆరోపణలు రావడం, ఆ చర్యలు కేవలం తాత్కాలికమని సూచిస్తున్నాయి.

**కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణాలు**

ఇటీవల నోటీసులు జారీ చేసి, సీజ్ చేసి, జెసిబిలతో కూల్చివేతలు చేపట్టిన నిర్మాణాలు కొన్ని రోజులకే మళ్లీ పునఃప్రారంభం కావడం ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారి తీసింది.

"అధికారుల అనుమతి లేకుండా ఇది ఎలా సాధ్యం?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**పర్యవేక్షణలో లోపాలా? లేక ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా?**

కూల్చివేతలు చేసిన ప్రదేశాల్లో తిరిగి నిర్మాణాలు కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది పర్యవేక్షణలో లోపమా? లేక ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**"సస్పెన్షన్‌తో సమస్య పరిష్కారం కాదు"**

ఒక అధికారిని సస్పెండ్ చేయడం ద్వారా వ్యవస్థలోని లోపాలు తొలగిపోవని నిపుణులు చెబుతున్నారు. శాఖలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం పెంచేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

**స్థానికుల ఆగ్రహం... ఘాటైన విమర్శలు**

ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ -- "నోటీసులు ఇవ్వడం ఒక ఫార్మాలిటీగా మారింది","సీజ్‌లు కేవలం చూపు కోసం మాత్రమే","డబ్బులు ఇచ్చిన వారికి నిర్మాణాలకు మళ్లీ అనుమతులు లభిస్తున్నాయి"అంటూ ఘాటైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే, "చర్యలు తీసుకున్నాం" అనే సమాధానంతో తప్పించుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**మళ్లీ ఏసీబీ దృష్టి అవసరం**

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఏసీబీ అధికారులు మరోసారి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకసారి తనిఖీలు చేసి వదిలేయకుండా, నిరంతర పర్యవేక్షణతో వ్యవస్థను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. దుండిగల్ టౌన్ ప్లానింగ్ శాఖలో కొనసాగుతున్న ఈ పరిణామాలు పరిపాలనలో పారదర్శకత, బాధ్యతపై తీవ్రమైన సందేహాలు రేకెత్తిస్తున్నాయి. అవినీతి ఆరోపణలు పునరావృతం కావడం కేవలం యాదృచ్ఛికం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇకనైనా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని వ్యవస్థను సరిదిద్దకపోతే, ప్రజల్లో నమ్మకం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని స్పష్టమవుతోంది.

# హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ హిందూ వాహిని (కుత్బుల్లాపూర్ భాగ్)వారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్బంగా జగద్గిరిగుట్ట నుండి గాజులరామారం-షాపూర్ నగర్-ఐ.డి.పి.ఎల్ వరకు కొనసాగిన హనుమాన్ మహా శోభయాత్ర లో పాల్గొని..కుత్బుల్లాపూర్ డివిజన్(గణేష్ నగర్ డివిజన్)పరిధి ఎన్.టీ.ఆర్ నగర్ లో శ్రీ సంజీవ ఆంజనేయ కాశివిశ్వేశ్వర ఆలయం లో హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్బంగా జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొని తదుపరి చింతల్ డివిజన్ పరిధి ఎచ్.ఎం.టీ లో హిందూ టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి జీడిమెట్ల డివిజన్ (పద్మా నగర్ డివిజన్) పరిధిలోని శ్రీనివాస్ నగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అలాగే వెన్నెలగడ్డ (బజ్రంగి హిల్స్) లోని శ్రీ భక్తి కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంజనేయుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే మహత్తర వేదికలు శోభాయాత్రలు"

## -- హనుమాన్ శోభాయాత్రలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ....





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**గురువారం 126-- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట కొండపై గల సాలాసర్ నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. అనంతరం కైసర్ నగర్ లో "ఘనంగా హనుమాన్" జయంతి వేడుకలు...125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... భక్తుల కోరిన కోరికలను నెరవేరుస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దైవం అభయాంజనేయ స్వామి అని, స్వామివారి కృపా కటాక్షాలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలని అన్నారు. సేవ, శక్తి, నిబద్ధతకు ప్రతీక అయిన హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని యువత సమాజ నిర్మాణంలో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. ఇటువంటి శోభాయాత్రలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే మహత్తర వేదికలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతి రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట హనుమాన్ టెంపుల్ వద్దనుండి నిర్వహించిన శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై భక్తులతో కలిసి పాదయాత్రలో ఆ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ హనుమంతుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...అదేవిధంగా గాజులరామారం లో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై ఆ ఆంజనేయస్వామి పూజలో పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకున్నారు...అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు..

## నాగారం లో అంగరంగా వైభవంగా హనుమాన్ శోభా యాత్రా.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి..- పాల్గొన్నా నాగారం ప్రజా ప్రతినిధులు, పలు పార్టీ నాయకులు..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ ఓల్డ్ విలేజ్ లో అతి ప్రసిద్ధిగాంచినా సీతారామాంజనేయా ఆలయం నుండి హనుమాన్ జయంతి సందర్భంగా వీరా హనుమాన్ శోభా యాత్రా ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ గౌడ్ హనుమాన్ ర్యాలీ ప్రారంభించారు.ఈ యాత్రకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి హాజరై యువకులలో మరింత ఉత్సాహన్నీ నింపారు. హనుమాన్ ర్యాలీ లో నాగారం డివిజన్ లోనీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్లు, మాజీ వర్డ్ మెంబర్లు, పలు పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు,యువకులు,భక్తులు పాల్గొని హనుమాన్ శోభా యాత్రా ఘనంగా నిర్వహించారు.

## "సిద్ధి వీరాంజనేయ స్వామి" సేవలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గురువారం జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్ పల్లి లోని సిద్ధి వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిద్ధి వీరాంజనేయ స్వామి కృపాకటాక్షాలతో మనం చేపట్టిన ప్రతీ పనిలో విజయం చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సగ్గిడి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ సత్యనారాయణ, భరత్, మల్లేష్, సీనియర్ నాయకులు బాలరాజు యాదవ్, కృష్ణ యాదవ్, కొమురయ్య, వెంకట్రావు, నర్సింగ్ రావు, వెంకటేష్, శ్రీకాంత్, శ్రావణ్, శ్యామ్, ధారక్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** గురువారం 130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధి అరవై గజాలు – తెలుగు తల్లి నగర్ లో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ గర్వకారణమైన మహా వీరుడు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న అన్యాయానికి ఎదురు నిలబడి సామాన్య ప్రజల స్వేచ్ఛ, గౌరవం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహానుభావుడని అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షులు ఎంఎస్.గౌడ్, సభ్యులు రాజు గౌడ్, రమణ, జి. హెచ్. రాజు, పవన్, వెంకటేష్, సుబ్బా రావు, కరాటే శ్రీను, శ్రీను, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, బలరాం రెడ్డి, కోలా శ్రీకాంత్, రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ గౌడ్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరులో శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు.. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్..





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు శోభాయమానంగా జరుగుతున్నాయి. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, మహాదేవుని ఆలయం, చైతన్య నగర్, నర్ర బస్తి, శాంతినగర్, జెపి కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద వీర హనుమాన్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

## చేగుంట మండలం వడియారం గ్రామం ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి కలెక్టర్

### జిల్లాలో ప్రశాంతంగా మొదటి రోజు గ్రామ సభలు నిర్వహణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి గ్రామసభల ప్రారంభం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... గురువారం జిల్లాలోని చేగుంట మండలంలోని వడియారం గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ సర్పంచ్ గ్రామ సభలో చదివి వినిపించాగా, పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు..సందర్భంగా గ్రామసభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ., చేగుంట మండలం వడియారం గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామస్తులకు ప్రభుత్వ ప్రయోజనాలను చేరువ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.వడియారం గ్రామ పంచాయతీలో మొదటి విడతగా సుమారు 32 ఇండ్లు, నూతన రేషన్ కార్డులు 188,ఆరోగ్య శ్రీ లో 151 మందికి లబ్ది, గృహ జ్యోతి 574 మంది లబ్ది దారులు, రుణ మాఫీ 166 మంది రైతులకు, చేయూత పెన్షన్ ద్వారా 513 మంది, కళ్యాణ లక్ష్మి 25 మంది కి లబ్ధి చేకూరిందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందుతాయన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రజలకు ,గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా గెజిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా నాలుగు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగంపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశిస్తూ, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్



పిలుపునిచ్చారు.గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , ప్రత్యేక అధికారిణి హేమ భార్గవి,, సర్పంచ్ సాయికుమార్,మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ బండారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి,ఇన్చార్జి ఎం.పీ.ఓ , విజయపాల్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వార్డు,గ్రామ సభలు మెదక్ శాసన సభ్యులు డా:మైనంపల్లి రోహిత్ రావు





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గురువారం మెదక్ పట్టణంలోని దయరా 16,17 వార్డుల్లో, వార్డు సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం మెదక్ మండలం ముత్తాయి కోట, హవేలీ ఘనపూర్ మండలం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ . ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు. తెలిపారు.గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పథకాల కింద లబ్దిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ,మహిళకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వంటివి ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన పథకాల లో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, అన్ని వర్గాల ప్రజలకు జీవిత బీమా పథకం, దివ్యాంగులకు మోటారు బ్యాటరీ సైకిళ్లు, రైతులకు మేలైన వంగడాలు ఇస్తున్నామని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ఆయా పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలన్నిటిని చదివి వినిపించడమే గాక, గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని వెల్లడించారు అంతకుముందు గ్రామలలో సర్పంచ్లు, మున్సిపాలి లలో మున్సిపల్ కమిషనర్లు అధ్యక్షతన గ్రామసభను,మున్సిపల్ వార్డు ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్, వార్డు మెంబర్లు ,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు గదులతో సర్కిల్ ఆగమాగం...పెద్దా కీసర సర్కిల్ ఆఫీస్ కు చిన్నా ఇరుకు గదులు కేటాయింపు..

**సమావేశానికి దమ్మాయిగూడ వెళ్లాల్సినా పరిస్థితి..కీసర ఆఫీస్ ఖాళీ..దరఖాస్తు దారులకు చేదు అనుభవం..**






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం లో నూతనంగా కీసర సర్కిల్ గా ఏర్పాటు చేశారు. కానీ ఇంతా పెద్దా కీసర సర్కిల్ కి చిన్నా, ఇరుకు గదులు కేటాయించడం తో అధికారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా సర్కిల్ మొత్తానికి సమావేశం నిర్వహించాలాంటే దమ్మాయిగూడ వెళ్లాల్సి వస్తుంది.దీంతో అధికారులు, ప్రజలు అవస్తలు పడుతున్నారు.సమావేశానికి దమ్మాయిగూడ కు వెళ్లినా సమయం లో ఆఫీసు ఖాళీ గా ఉండాల్సి వస్తుంది.చుట్టుపక్కల ఉన్నా డివిజన్ ప్రజలు ఏవైనా దరఖాస్తుల కోసం వచ్చినప్పుడు కనీసం ఇన్వాల్డ్ లో కూడా ఎవ్వరూ లేకుండా ఖాళీ ఉండడం తో ఎండల తీవ్రత తో మళ్ళీ నిరాశతో తిరిగి ముఖం పట్టాల్సివస్తుంది. అలాగే ప్రజా పాలనా సమయం లో కూడా ప్రజల తాకిడి ఎక్కువ అయినప్పుడు కూడా దరఖాస్తు దారులకు కూర్చోడానికి సరైనా సౌకర్యాలు కల్పించాలేని పరిస్థితి కీసర సర్కిల్ ఆఫీస్ లో ఏర్పడుతుంది. దీంతో అధికారులు, ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక నైనా పై అధికారులు సకాలం లో సర్కిల్ ఆఫీస్ కు సరిపడా పెద్దా సౌకర్యవంతమైనా బిల్డింగ్ ను ఏర్పాటు చేయాలి అని సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.

# మెదక్: ఘనంగా '108 ఈఎంటి' డే వేడుకలు ప్రాజెక్టు మేనేజర్ సంపత్ కుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు** )మెదక్ పట్టణంలో ప్రాజెక్టు మేనేజర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో 'ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విపత్కర సమయాల్లో ప్రాణాలు కాపాడే ఈఎంటిలు నిజమైన 'ప్రాణ రక్షకులు' అని సంపత్ కుమార్ కొనియాడారు. వారి సేవలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాన్య శ్రీహరి శ్రీకాంత్ మహేష్ వీణ రాజు నవీన్ హరీష్ నవీన్ సుధాకర్ నరేష్ జీవన్ శ్రీను పాల్గొన్నారు.




# రాంనగర్‌లో నీటి సమస్యకు పరిష్కారం - చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాంనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను మున్సిపల్ చైర్మన్ చిన్నపావని కుమార్ గౌడ్ పరిష్కరించారు. వార్డులో నిరుపయోగంగా ఉన్న బోరు బావికి కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించారు. మంగళవారం చైర్మన్ కుమార్ గౌడ్ కాలనీ వాసులు, మహిళలతో కలిసి ఈ బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని, ఎక్కడ ఇబ్బందులు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. నీటి సౌకర్యం కలగడం పట్ల వార్డు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, సీకేజీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహ బౌద్ధిక్ ప్రముఖ్ మేకల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై శ్రీకాంత్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూర్యనారాయణ, జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి మద్దతుగా ఎలక్ట్రిక్ ఆటో - ప్రారంభించిన సిజిఆర్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సిజిఆర్ సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయం వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు శివ నూతన ఎలక్ట్రిక్ ఆటోను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో ఇలాంటి వాహనాల వినియోగం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ తీసుకున్న ఈ నిర్ణయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆటో యూనియన్ సభ్యులు లక్ష్మీపతి, శ్రీకాంత్, శ్రీశైలం, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య హనుమాన్ విజయోత్సవ వేడుకలు - మంబాపూర్ లో ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం గ్రామ యువకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప దివ్య మహా పడిపూజ


- అయ్యప్ప సేవా సమితి గుమ్మడిదల
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయలో శ్రీ అయ్యప్ప జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం శ్రీ అయ్యప్ప దివ్య మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి గుమ్మడిదల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందిస్తాయని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అయ్యప్ప భక్తుల భజన కీర్తనల మధ్య పడిపూజ కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సారెడ్డిగారి పద్మ రెడ్డి, ఆకుల మాధవి , కత్తుల రమేష్ సేవ సమితి సభ్యులు అయ్యప్ప భక్తులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ప్రజాపాలన,-ప్రగతి ప్రణాళిక 99 ఏక్కడా, అని అడుగుతున్నా హమ్మద్గూడా, ఆర్జి కాలనీ రోడ్డు లక్ష్మీ నాగర్ ప్రజలు..

**---కీసర సర్కిల్ లో అటకెక్కేకినా శానిటేషన్ పనులు...**
**దరఖాస్తు చేయడానికి వచ్చిన వ్యక్తి కి సర్కిల్ ఆఫీస్ ఖాళీ...**









**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర సర్కిల్ లో హమ్మద్గూడ(బండ్లగుడ) లోని రాజీవ్ గృహ కల్ప రోడ్డు వైపున లక్ష్మీ నాగర్ లో రోడ్ల పూర్తీగా గుంతలమయంగా, అతుకులు గతుకులు గా మారాయి. గుంతలో నీరు నిలిచి దోమలకు అవసలుగా మారాయి. ఇంతా పెద్దా కీసర సర్కిల్ లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం రోజు నిర్వహిస్తునా ఈ బండ్లగుడ లక్ష్మీ నాగర్ కాలనీ వైపు చూసే నాథుడే లేక అవస్తలు పడుతున్నారు. దిక్కూ తోయనీ పరిస్థితి లో సర్కిల్ లో శానిటేషన్ విషయం పై దరఖాస్తు చేయడానికి కాలనీ వాసులు వచ్చారు. కానీ అక్కడ ఆఫీసు ఖాళీ, కుర్చీలు ఖాళీ గా కనబడ్డాయి. కనీసం ఇన్వార్డ్ లో ఇక కంప్లైంట్ తీసుకొనే వారు లేకపోవడం గమనహర్వం.. ఇకా నైనా లక్ష్మీ నాగర్ లో శానిటేషన్ పనులు పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతర ప్రేరణగా నిలిచిన, తెలంగాణ గడ్డపై తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు. అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా, అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతర స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా గుర్తు చేసుకున్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే

మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఎమ్మెల్యే
హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**మెదక్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు రామభక్త హనుమా ,జై హనుమాన్ జై జై హనుమాన్ అనే నినాదాలతో మెదక్ పట్టణ పురవీధులు హనుమాన్ భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగాయి. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం అని అభివర్ణించారు.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. అని అన్నారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ పథకాలు అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ అల్లాదుర్గ్ మండలం.చిల్వర్ గ్రామపంచాయతీ నందు నిర్వహించిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని ప్రభుత్వం పారదర్శకమైన విధానం అమలు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరి అర్హతలను బట్టి పథకాల లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల యొక్క లబ్ధిదారుల వివరాలను మరియు పొందిన లబ్ధిని పంచాయితి కార్యదర్శి ఆర్ లింగప్ప చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ ముక్కెర శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అధికారుల సహాయంతో ప్రజలకు చేరే విధంగా ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాకలి లక్ష్మి, వార్డు సభ్యులు, ప్రత్యేక అధికారి ఏ వైష్ణవి, మండల వైద్యాధికారి సారిక, పంచాయతీ కార్యదర్శులు లింగప్ప మరియు ఇతర అన్ని శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు ఆదర్శం అదనపు కలెక్టర్ నగేష్

**వానవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**కలం, సామాజిక సమానత్వం, న్యాయం కోసం పోరాడిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆఊనిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతివేడుకల్లో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మంగా రమేష్ గౌడ్, రేణుక ఎల్లమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ విధ్యాధర్ గౌడ్, సంఘ నాయకులు నర్సింహులు గౌడ్, సురేందర్ గౌడ్, నాగరాజు గౌడ్, యాదగిరి గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ గౌడ్ సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్,లవన్, భాను ప్రకాష్,ఆరీఫ్, నర్సింహులు,సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం పద్మ దేవేందర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త ఉప్పరి. వెంకటేశం కూతురు నందిని సతీష్ సాగర్ ల వివాహం పాపన్నపేట మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్ ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు.వీరి వెంట మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్,లింగారెడ్డి,శ్రీనాథ్ రావు,నాయకులు సోములు, సుంకరి. కృష్ణ, దుర్గయ్య, అనిల్ రెడ్డి,వెంకట్ రెడ్డి. నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



